సంపుటి - 5 జూలై - 2022 సంచిక - 12

# జీవస్వరం

ఆధ్యాత్మిక మాస పత్రిక


తండ్రి గారి సందేశం.......................................3

ప్రార్థన యొక్క శక్తి .......................................5

నీవు ఓడిన చోటోనే నీ గెలుపు .......................................8

పునీత కుపెర్తీనొ యోసేపు .......................................9

బైబిల్ దర్శనం.......................................12

ఏంజెల్స్ కార్నర్.......................................14


శుభవచనం బైబిల్ క్విజ్.......................................15


ఇంద్రధనుస్సు .......................................19

యువస్పందన .......................................21

శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు.......................................23






**ముద్రణానుమతి**

**బిషప్ ప్రిన్స్ అంతోని గారు**

**ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు**



**సంపాదక వర్గం**

| | |
|---|---|
| ఫాదర్ సిజో | ఫాదర్ ప్రిన్స్ |
| Mr. M. సత్యం | సిస్టర్ క్రిస్టీన CMC |
| Mrs. K. శ్రీలత | Mr. J. లూర్ధు స్వామి |



**జీవస్వరం**
**బిషప్స్ హౌస్**
మంచిర్యాల- 504 208
మంచిర్యాల జిల్లా
తెలంగాణ

**Jeevaswaram**
**Bishop's House**
Mancherial - 504 208
Mancherial Dist
Telangana State

Cell: 09398764408

Email ID - jeevaswarammagazineadb@gmail.com

# తండ్రి గారి సందేశం....



## ప్రార్థనలో పట్టుదల

**క్రీస్తు నాథుని యందు ప్రియ సహోదరీ సహోదరులారా!**

"అడుగుడు మీ కొసగబడును, వెదకుడు మీకు దొరకును, తట్టుడు మీకు తెరువబడును. ఏలయన, అడిగిన ప్రతివానికి లభించును. వెదకిన ప్రతివానికి దొరకును. తట్టిన ప్రతివానికి తెరువబడును. కుమారుడు రొట్టెనడిగిన, మీలో నెవడైన వానికి రాయి నిచ్చునా? చేప నడిగిన పాము నిచ్చునా? మీరెంత చెడ్డవారైనను మీ బిడ్డలకు మంచి బహుమానాల నిచ్చుట మీకు తెలియును గదా! పరలోకమందున్న మీ తండ్రి అడిగిన వారికి ఇంకెట్టి మంచి వస్తువుల నిచ్చునో ఊహింపుడు" (మత్తయి 7,7-11).

యేసు ప్రభు కొండ మీది ప్రసంగంలో ప్రార్థన గురించి ప్రసంగించాడు. మత్తయి 6,5-15 లో మొదటిసారి ప్రార్థన గురించి ప్రసంగించాడు. ఆయన ప్రసంగిస్తూ ప్రార్థనకు సంబంధించిన మూడు విషయాలను ఆయన ప్రస్తావించాడు- "అడుగుడి," "వెదకుడి," మరియు "తట్టుడి" (7,7-8). దీని తరువాత ఆయన రెండు ప్రశ్నలను అడిగాడు. (7,9-10).

**అడుగుడి** అను పదము ప్రార్థనకు సంబంధించినది అని పరిశుద్ధ గ్రంథంలోని వివిధ వాక్యములు తెలియజేస్తున్నాయి. (మత్తయి 21,22; మార్కు 11,24; యోహాను 14,13, 14; 15,7 16; 16,23,24), అయితే **వెదకుడి మరియు తట్టుడి** అను పదములు అలంకార భాషలో ఉయోగించ బడ్డాయి (ప్రకటన 3,20).

"వెదకుడి" మరియు "తట్టుడి" అనే వాటిని గురించి యేసు ప్రభు చెప్పిన రెండు ఉపమానములను లూకా సువార్తలో మనం చూస్తున్నాము. లూకా 18:1-8లో, అన్యాయస్థుడైన న్యాయాధిపతి నుండి న్యాయము కొరకు పట్టువిడువక వెదకుచుండిన ఒక విధవరాలి పట్టుదల కలిగిన ప్రార్థన గూర్చి చూస్తున్నాము. ఆమె పట్టువిడువనందున ఆమె పోరాటం ఫలించింది. లూకా 11,5-8లో, అనుకుని విధంగా వచ్చిన అతిథి కొరకు కొన్ని రొట్టెలను అడగటానికి ఒక వ్యక్తి తన స్నేహితుని ఇంటికి మధ్యరాత్రివేళ వచ్చి పట్టువిడువకుండ తట్టడాన్ని బట్టి, అతని స్నేహితుడు పకడలో నుండి లేచి వచ్చి అతనికి అవసరమైన రొట్టెలనిచ్చి పంపాడు.

**ఏలయన, అడిగిన ప్రతివానికి లభించును. వెదకిన ప్రతివానికి దొరకును. తట్టిన ప్రతివానికి తెరువబడునని యేసు ప్రభు వాగ్దానమిచ్చాడు.** దేవుడు మన ప్రార్థనను అలక్ష్యము చేయడు. ఆయన తన తలుపును ఎల్లప్పుడు తెరచి ఉంచుతాడు కనుక మన అవసరతలను మనకు అనుగ్రహించకుండా మనలను ఎన్నడు దూరముగా పంపివేయడు. "దేవుడు ఎవరిని గద్దింపక అందరకు ఉదారముగ అనుగ్రహించును గదా" (యాకోబు 1,5).

ఇహలోక తండ్రులు వారి పిల్లలు అడిగే మనవులకు ఎలా ప్రతిస్పందిస్తారో అని 9-11 వచనాలు తెలియజేస్తున్నాయి. మొదటిది, **కుమారుడు**

**రొట్టెనడిగిన, మీలో ఎవడైన వానికి రాయినిచ్చునా?** అని యేసు ప్రశ్నించాడు. "రొట్టెకు" మరియు ఒక "రాతికి" మధ్య గల సంబంధము కేవలం వాటి గుండ్రని ఆకారం. యేసు అరణ్యములో ఉన్నప్పుడు రాళ్ళు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించాలని సాతాను ఆయనను అడిగిన సందర్భములో, ఆయన ఎదుర్కొనిన మొదటి శోధనను కూడ ఈ పోలిక సూచిస్తుంది (మత్తయి 4,3).

11వ వచనంలో యేసు సుస్పష్టమైన, శక్తివంతమైన మాటలను చెప్తున్నాడు. "మీరెంత చెడ్డవారైనను మీ పిల్లలకు మంచి బహుమానాలు ఇచ్చుటకు మీకు తెలియునుగదా! పరలోమందున్న మీ తండ్రి అడిగినవారికి ఇంకెట్టి మంచి వస్తువులనిచ్చునో ఊహింపుడు." తన పిల్లలను ప్రేమించు ఏ తల్లియైనా తండ్రియైనా వారి పిల్లలు రొట్టె లేదా చేప కొరకు అడిగినప్పుడు, వారికి ఒక రాతిని లేదా ఒక పామును ఇచ్చేటంత క్రూరంగా ప్రవర్తించరు. మంచి తల్లిదండ్రులు వారి పిల్లలకు ఉత్తమమైన వాటిని మాత్రమే ఇవ్వడానికి ఉత్సాహపడతారు. మరి మన పరలోకపు తండ్రి మరి నిశ్చయముగా ఆయన పిల్లల అవసరములన్నిటిని తీరుస్తారని పరిశుద్ధ గ్రంథం స్పష్టముగా తెలియజేస్తుంది (ఫిలిప్పీ 4,19; యాకోబు 1,17; 1పేతురు 3,12; 5,7; 1 యోహాను 5,14-15).

అదే విధంగా, యోహాను 16,24; మత్తయి 21,22; మార్కు 11,24; లూకా 11,9; యోహాను15,7 వచనాలు విశ్వాసముతో, పట్టుదలతో అడిగితే దేవుడు దయచేస్తాడన్న విషయాన్ని మనకు తెలియజేస్తున్నాయి. కాని, ఏది అడిగినా దేవుడు దయచేస్తాడా? మన స్వార్థమైన, అవివేకమైన కోరికలను కూడా దేవుడు మన్నిస్తాడా? లేదు. అడిగితే దయచేస్తానని వాగ్దానాలను దయచేసిన దేవుడు మనకు కొన్ని విషయాలను నేర్పిస్తున్నాడు.

1. "పరలోకమందున్న మీ తండ్రి అడిగిన వారికి ఇంకెట్టి మంచి వస్తువలనిచ్చునో ఊహింపుడు" (మత్తయి 7,11). మనం అడిగే ఏ విషయమైనా దేవుని దృష్టిలో మంచిదై ఉండాలి. దేవుని దృష్టిలో మంచిదైనది దేవుడే మనకు దయచేస్తాడు.

2. "మీరు నా పేరిట నన్ను ఏమి అడిగినను దానిని చేసెదను" (యోహాను 14,14). అని యేసు ప్రభు చెప్పాడు. అడిగిన దానిని పొందుకోవాలంటే మనం యేసు ప్రభు నామంలో ప్రార్థించాలి.

3. "ఆయన చిత్తాను సారముగ, ఆయనను మనము ఏదేని కోరినచో, ఆయన తప్పక వినునని మనకు ఆయన యందు నమ్మకము కలదు. మనము ఏమి అడిగినను ఆయన మన మనవిని ఆలకించునని మనకు తెలియును. కనుక మనము కోరినది ఆయన ఒసగునని మనకు తెలియును" (1 యోహాను 5,14-15). మనం ప్రార్థించినది పొందుకోవాలంటే దేవుని చిత్తానుసారమైన విషయాన్ని అడగాలి.

4. "మొదట ఆయన రాజ్యమును, నీతిని వెదకుడు. అప్పుడు అన్నియు మీకు అనుగ్రహింపబడును" (మత్తయి 6,33). మనం దేవుని రాజ్యమును నీతిని వెదికితే దేవుడు మనకు తప్పకుండా అన్ని దయచేస్తాడు.

కాబట్టి, మనం యేసు నామంలో ప్రార్థించి దేవుని దృష్టిలో మంచిది, దేవుని చిత్తానుసారమైన దానిని ఎడతెగక (లూకా 18,1) నిస్వార్థముగా (యాకోబు 11,3) మరియు విశ్వాసముతో అడిగితే దేవుడు తప్పకుండా దయచేస్తాడు. (మత్తయి 21,22). అందుచేత, ప్రియ సహోదరీ సహోదరులారా, మనం పట్టుదలతో, విశ్వాసముతో యేసు నామములో ప్రార్థించి దేవుని ఆశీర్వాదములు పొందుకుందాం.

**జీవము గలిగిన సజీవ దేవుని జీవస్వరం**
**మనలనందరిని జీవింపజేయును గాక. ఆమెన్.**

క్రీస్తు నందు మీ తండ్రి

**బిషప్ ప్రిన్స్ అంతోని**

ఆదిలాబాద్ గురుపీఠ మేత్రాణులు

మీకు ఎప్పుడును సత్యమునే చెప్పితిమికదా! అట్లే తీతు ఎదుట మేము చేసిన పొగడ్తలు ఋజువైనవి" (2 కొరింతీ 7,14).

9. "మీరు నాకు మొరపెట్టి ప్రార్థన చేయుదురు. నేను మీ మనవి నాలింతును" (యిర్మీయా 29,12).

10. "పేతురు వారిని అందరను గది నుండి బయటకు పంపించి తాను మోకరిల్లి ప్రార్థించెను. పిమ్మట అతడు ప్రేతము వైపునకు తిరిగి 'తబీత! లెమ్ము' అని పలుకగానే ఆమె కన్నులు తెరచి, పేతురును చూచి లేచి కూర్చుండెను" (అపోస్తలుల 9,40)

11. "మీరు శోధనలకు గురికాకుండుటకు మేలుకొని ప్రార్థింపుడు. ఆత్మ సిద్ధమైనను దేహము దుర్భలముగా ఉన్నది" (మత్తయి 26,41)

12. "ఏలయన, అడిగిన ప్రతివానికి లభించును. వెదకిన ప్రతివానికి దొరకును. తట్టిన ప్రతివానికి తెరువబడును" (మత్తయి 7,8).

13. "ఆపదలో నేను ప్రభువుకు మొరపెట్టితిని. నా దేవుని వేడుకొంటిని. ఆయన తన దేవాలయము నుండి నా వేడుకోలు ఆలించెను. నా మొర ఆయన చెవిని పడెను" (కీర్తన 18,6)

14. "దాదాపు అర్థరాత్రివేళ పౌలు, సిలాసులు ప్రార్థించుచు, దైవస్తుతి గీతములను పాడుచుండగా, ఖైదీలు వాటిని వినుచుండిరి. అప్పుడు హఠాత్తుగా గొప్ప భూకంపము కలుగగా, ఆ చెరసాల పునాదులు కంపించి, ఒక్కసారిగా తలుపులన్నియు తెరచుకొనెను. అందలి బంధితుల సంకెళ్లు భళ్లున తెగి క్రిందబడెను" (అపోస్తలుల 16,25-26)

15. "ఏలయన, ఎక్కడ ఇద్దరు లేక ముగ్గురు నా పేరట కూడుదురో అక్కడ నేను వారి మధ్య ఉన్నాను" (మత్తయి 18,20).

16. "నీవు నన్ను పిలుతువేని నేను నీకు జవాబిత్తును. నీ వెరుగని మహా సత్యములు, అద్భుత విషయములు నీకు తెలియచేయుదును" (యిర్మీయా 33,3).

17. ''ఏలీయా మనవంటి వాడే వానలు కలుగకుండునట్లు అతడు ఆసక్తితో ప్రార్థించెను. తత్ఫలితముగ మూడున్నర సంవత్సరముల పాటు లోకమున వానలు లేకుండెను. మరల అతడు ప్రార్థింపగా వానలు కురిసి భూమి యందు పంటలు పండెను" (యాకోబు 5,17-18).

18. "నీవు నా మొర విందువు కనుక నేను నీకు విన్నపము చేయుచున్నాను. నీవు చెవియొగ్గి నా పలుకులాలింపుము" (కీర్తన 17,6).

19. "ఆయన పరిత్యక్తులైన తన ప్రజల మొరలు ఆలించును. వారి వేడుకోలును చెవిని బెట్టును" (కీర్తన 102,17)

**''నేను ప్రభువుకు ఎల్లవేళల వందనములర్పింతును. నిరంతరము ఆయనను కీర్తింతును.**

**(కీర్తన 34,1)**



# నీవు ఓడిన చోటనే నీ గెలుపు

లూకా సువార్త 5వ అధ్యాయంలోని ఒక సన్నివేశాన్ని గూర్చి ధ్యానిద్దాం! ఇది చాలా ఆసక్తికరమైన సన్నివేశం! ఉదయాన్నే యేసుప్రభు గెన్నెసరేతు సరస్సు తీరం దగ్గరకు వెళ్ళారు. పెద్ద జనసమూహం తనను వెంబడిస్తుండడంతో తీరం దగ్గర ఉన్న రెండు పడవలలో ఒక పడవనెక్కి జనసమూహానికి బోధించసాగారు. ఆ పడవలో పేతురు, యోహాను, యాకోబుకు చెందినవి. వారు కూడ ఆయన బోధనలను విన్నారు. బోధించడం ముగిసిన తరువాత తరువాత ఇవ్వాలనుకున్నాడు. యేసు ప్రభు పేతురును చూసి "మీ పడవలను తీరం నుండి లోపలికి తీసుకువెళ్ళండి" అన్నారు. "ఎందుకు" అన్నట్టు యేసుప్రభువైపు చూసాడు పేతురు. "కొంచం లోతుకు తీసుకువెళ్ళి సరస్సులో చేపలకోసం మీ వలను వేయండి" అన్నారు. యేసు ప్రభు పేతురు యేసు వైపు చూశాడు. ఆ చూపు ఎలా ఉందంటే "చేపల వేటలో ఆరి తేరిన వాన్ని, చేపల వేట గురించి నీకేం తెలుసు. బోధలు బోధించక నీకెందుకు ఇది" అన్నట్లు ఉంది. వాస్తవానికి జాలరులు అర్థరాత్రి దాటిన తరువాత చేపల వేటకు వెళతారు. చేపలు వలలో పడే సమయం అదే! ఉదయం నాలుగు గంటల వరకు చేపలతో తీరానికి వస్తారు. అయితే పేతురు, యాకోబు, యోహాను ఆయన స్నేహితులు రాత్రంత వలలు వేశారు. చాలా శ్రమించారు. అయినా వారికి ఒక్క చేప పడలేదు. చాలా విసిగి, వేసారి ఉన్నారు. ఈ రోజు బ్రతికేది ఏలా? అన్నది దిగులుతో ఉన్నారు. చేసేది లేక పేతురు "ప్రభువా! రాత్రంతా వలలు వేశాము" అన్నాడు. "అయినా ఇప్పుడు వేయి, నేను చెబుతున్నాను కదా"! అన్నట్టు చూశారు. ఇక పేతురు యేసు మాటను కాదన

లేక "వేస్తాను లే" అన్నాడు. "వేస్తాను" "వేస్తాను లే" అన్న దానికి చాలా తేడా ఉంది. పడవను లోతుకు తీసుకువెళ్ళి అర్ధమనసుతో, అయిష్టంగా వలలు వేశారు. ఫలితం ఎంటంటే వలలు నిండా విస్తారమైన చేపలు! రాత్రంతా వారు వలలు వేసిన ప్రాంతం అదే! వలలు లాగడం వారి వల్ల కానందువల్ల తోటి జాలరులను పిలిచి వలలను లాగారు. రెండు పడవల నిండా చేపలు! వాస్తవానికి సూర్యోదయం తరువాత సహజంగా చేపలు పడవు. ఇలాంటి పరిస్థితుల్లో ఆ విస్తారమైన చేపలను చూసిన పీటర్ గంధం స్టైల్లో ఆనందంతో డ్యాన్స్ చేయాలి. కాని మీరు లూకా సువార్త 5వ అధ్యాయం చదివితే ఆయన రియాక్షన్ అందుకు భిన్నంగా ఉంది. నిజానికి అన్ని చేపలను చూసి సంతోషించవలసిన వ్యక్తి యేసు పాదములపై పడి "ప్రభువా! నేను పాపాత్ముడిని. నన్ను విడిచి వెళ్ళిపోండి"! అని ప్రాదేయపడతాడు. ఇక్కడ మనం జాగ్రత్తగా ఆలోచిస్తే పీటర్ యొక్క రెండు విధములైన దోరణులను గమనించవచ్చు. పడవలను లోతుకు తీసుకువెళ్ళి వలలు వేయమన్నప్పుడు ఒక విధమైన నిర్లక్షదోరణి, విస్తారంగా చేపలు పడితే పండుగ చేసుకోవలసిన వాడు ఎందుకు యేసుప్రభు పాదాలపై పడి బాధపడ్డాడు? ఎందుకంటే యేసుక్రీస్తును తక్కువ అంచనా వేశాడు. అహంబావంతో చూశాడు. విస్తారమైన చేపలను చూసినప్పుడు గాని యేసు ప్రభు యొక్క గొప్పతనం తెల్సుకోలేకపోయాడు ''అయ్యో! ఇలాంటి మహానుభావుణ్ణి తుక్కువ అంచనా వేశావా? అని బాధపడ్డాడు.

చాలాసార్లు మన జీవితాన్ని ఎందుకు సరిగా అర్ధం చేసుకోలేకపోతున్నాం? మనం యేసుప్రభును చూసే విధానంలో తేడ. మనం ఆయనను ఎలా చూడాలో అలా చూడడం లేదు. దేవున్ని తక్కువ అంచనా వేయడం పాపం అని పీటర్‌కు అర్థం అయింది. అందుకే పీటర్ ఏం అంటున్నాడో చూడండి. "నేనే పాపాత్ముడను". మనం ఎన్నిసార్లు దేవున్ని తక్కువగా చూసి ఉంటాం. యేసు ప్రభు గురించి పీటర్ అక్కడే ఒక పాఠం నేర్చుకున్నాడు. అది ఏమిటంటే, మనం ఎక్కడ ఓడిపోతామో అక్కడే ఆయన మనలను గెలిపించగలడని పీటర్ మొదట యేసును పూర్తిగా నమ్మలేదు. అర్ధమనసుతో ఆయన చెప్పినట్టు చేశాడు. ఎప్పుడైతే ఫలితాన్న చూశాడో తన అనుభవానికి మించి తన సీనియారిటికి మించి యేసు ప్రభును చూడగలిగాడు. చాలా సార్లు మనం దేవున్ని తక్కువ అంచనా వేస్తాం. మనం యేసుప్రభు దగ్గర నేర్చుకోవలసింది ఏమిటంటే మనం ఎక్కడైతే ఘోరంగా ఓడిపోయామో అక్కడే మనలను గెలిపించగల దేవాది దేవుడు ఆయన. మన పని ఏమిటంటే ఆయనను నమ్మడం చాలా కాలం నుంచి చర్చికి వెలుతున్నాం మనం. మనం ఆయనను ఏలా చూస్తున్నామన్నది ప్రశ్న. ఈ రోజు చాలా మంది ఆత్మవిశ్వాసం గురించి మాట్లాడుకుంటారు. ఆత్మవిశ్వాసానికి ఎప్పుడు విలువ పెరుగుతుందంటే దేవునిలోని విశ్వాసంతో అది ముడిపడినప్పుడు, ఫిలిప్పీ పత్రికలో మనం చదివినట్టయితే పౌలు అంటున్నాడు. "నేను సమాప్తం చేయగలను" అని ఫుల్‌స్టాప్ పెట్టలేదు. "నన్ను బలపరచు క్రీస్తునందు నేను సమస్తమును చేయగలను. యేసుప్రభును మనం ఎలా చూస్తున్నాం. దాన్ని బట్టే మనం ఎవరమో మనకు అర్ధం అవుతుంది. మన జీవితం ఏమిటో మనకు అర్ధం అవుతుంది.

లూర్ధుస్వామి,
బెల్లంపల్లి



# పునీత కుపెర్తినో యోసేపు

## ఇటలీలో కపూచియను ఫ్రాన్సీసుసభ గురువు, ఆకాశమార్గ ప్రయాణీకులు, పైలట్లకు పాలక పునీతుడు, మతసాక్షి (క్రీ॥శ॥ 1603 – 1663)

'ఎగిరే పునీతుడు'గా పేర్గాంచిన దెస్సా యోసేపు గారు ఇటలీ దేశంలో బ్రిందిసి నగర దాపునగల 'కుపర్తీనొ' అనే ఊళ్లో ఒక పేద కుటుంబంలో క్రీ॥శ॥ 1603 జూన్ 17వ తేదీన జన్మించారు. వీరి తండ్రి చెప్పులు కుట్టే పని చేసేవారు. ఇంటి వెనుక ఖాళీగా ఉన్న ఇంటిలో ఈ పునీతుడు పుట్టారు. పేదరికం వలన వారి తల్లి కుమారుడు యోసేపుని జీవిత భారంగా ఎంచుకుని అలక్ష్యం చేసింది.

యోసేపు దెస్సాగారు బాల్యం నుండి సరియైన పోషణ లేక ఆలన పాలన లేక అమాయకుడుగా పెరిగారు. పాఠశాలలో చదివే రోజుల్లో 8 సం॥ల ప్రాయంలో వారు అలాగే నిలబడి పారవశ్యంలో నోరు తెరచుకొని ఏవో వింత దృశ్యాలను చూసేవారు. అందుకు తోడి విద్యార్థులు వారిని 'తెరచిన నోరు కలవారు' అని ఆట పట్టించేవారు. యోసేపు గారు కూడ చెప్పులు కుట్టేపని కొంత కాలం నేర్చుకున్నారు. తమ 17వ ఏట కపూచియను ఫ్రాన్సీసువారి సభలో సభ్యునిగా చేర ప్రయత్నించారు. కాని అందుకు వారు తిరస్కరింపబడిన కేవలం ఒక లౌకిక బ్రదరుగా మాత్రం ఉండుటకు తీసుకోబడ్డారు.

కాని 8 మాసాల అనంతరం వారి నేర్పులేనితనం, తక్కువ జ్ఞానం నేపంతో బ్రదరుగా

నుండుటకు కూడా తిరస్కరింపబడి బయటకు పంపివేయబడ్డారు. యోసేపు గారు మాత్రం తన ప్రయత్నం మానలేదు. గ్రొట్టెల పట్టణంలోగల ఫ్రాన్సీసు సభవారు మాత్రం యోసేపు గారిని ఒక సేవకుడుగా పనిచేయడానికి చేర్చుకున్నారు. ఫ్రాన్సీసుసభ మూడవ వర్గసభ్యునిగా నుండ ప్రవేశం కల్పించారు. అక్కడవారు చాలా సం॥లు ఎంతో నమ్మకంగా సేవకుడుగా పనిచేశారు. వారి పశ్చాత్తాప పరిత్యాగ జీవితం, వినయ విధేయతల ప్రభావం సభ పాలకులను సంతృప్తి పరచింది. అందువల్ల క్రీ॥శ॥ 1625లో వారిని గురుశిక్షణ బ్రదరు (నోవిసు)గా తీసుకోబడ్డారు. చదువులోను, ఈ లోక జ్ఞానంలోను పెద్దగా ఎదగకున్నాగాని యోసేపు గారు క్రీ॥శ॥ 1628లో పవిత్ర గురుపట్టాభిషేకం ఇవ్వబడ్డారు. అప్పటి వారి ప్రాయం కేవలం 25 సం॥లు. పరలోక సంబంధమైన జ్ఞానం వారికి అధికంగా ఉండేది. దైవ జ్ఞాన సంబంధ చిక్కు ప్రశ్నలకు సులువుగా సమాధానాలిచ్చేవారు. ఎదుటి వారి అంతరంగాలను తెలుసుకునే శక్తి వారికి ఉండేది. పాపపు హృదయములను తగు విధంగా హెచ్చరించేవారు.

యోసేపు దెస్సాగారిలో కొన్ని అద్భుత శక్తులుండేవి. ప్రవచనాలు చెప్పడం, స్వస్థతలు చేకూర్చుడం, గాలిలో తేలిపోవడం చేయకలిగేవారు. దాదాపు 70 సార్లు గాలిలో ఎగిరి పక్షిలా వెళ్లకలిగినట్లు ప్రత్యక్షసాక్షులు చెప్పిఉన్నారు. దేవాలయం భక్తులతో నిండియుండగా దేవాలయ ద్వారం నుండి లోపలి పీఠం వరకు గాలిలో తేలియాడతూ ఎగిరివెళ్లేవారు. ఎత్తు అయిన ఓలివుచెట్టు చిటారుకొమ్మ మీదకు ఎగిరివెళ్లి అక్కడే కదలకుండ గాలిలో అర్ధగంట సేపైనా ప్రార్థన చేసేవారు. ఇట్టి అసాధారణమైన ఆశ్చర్యకర అద్భుత ఘట్టాలు నెరవేర్చే యోసేపు దెస్సాగారి వల్ల ఫ్రాన్సీసు సభ వారికి వారి మఠాలయాలకు గొప్ప ప్రచారం లభిస్తుంది. అందువల్ల సభ పెద్దలు యోసేపు గారిని మారుమూలన ఉన్న వారి అనేక మఠాలకు తరచూ మారుస్తుండేవారు. కొందరు యోసేపు గారిని అధిక ప్రచారం కోరుకునే వ్యక్తిగా విమర్శించేవారు. అయినగాని 8వ అర్బను జగద్గురువులు మాత్రం యోసేపు గారు దైవశక్తి వల్లనే అద్భుత శక్తులు ప్రదర్శింస్తుండటం వల్ల వారి నిష్కపటత్వానికి, పవిత్రతకు సంతృప్తిచెందారు.

పునీత యోసేపు గారు క్రీ॥శ॥ 1639లో అస్సిసి మఠంకు పంపబడ్డారు. అక్కడ వారికి అనేక శోధనలు ఎదురైనాయి. కాని ప్రభువు కృపను కోరుకుని వారు కుదుటబడి కృతజ్ఞతలు తెల్పుకున్నారు. ఆధ్యాత్మిక జీవితంలో దృఢంగా నిలద్రొక్కుకున్నారు. యూరపు అంతట ఆ అద్భుతకరుని ఖ్యాతి విస్తరించింది. క్రీ॥శ॥ 1653లో మారుమూల కొండలపై మరుగై ఉన్న పయోత్రారొస్సా మఠంకు బదిలీచేయబడ్డారు. వారిని దర్శించడానికి వచ్చిపోయే భక్త యాత్రికులతో వారు ఉన్న మఠదేవాలయం ఒక పుణ్యక్షేత్రంగా మారిపోవడం విశేషం. పిమ్మట ఆ మహనీయుని ఫొస్సొంబ్రోను ఊళ్లో ఉన్న ఒక కపూచియను మఠంకు మార్చారు. చివరగా క్రీ॥శ॥ 1657లో వారి స్వంత సభ ఉన్న ఒసిమోపట్టణ మఠంకు మార్చారు. చివరగా క్రీ॥శ॥ 1657లో వారి స్వంతసభ ఉన్న ఒసిమోపట్టణ మఠంకు బదిలీ కాబడ్డారు. కఠోర సన్యాసి జీవితం గడపుతూ అందరికీ ఆదర్శప్రాయునిగా యోసేపు గారు జీవించారు. 40 రోజులు సాగే 7 తపస్కాలాలను పునీత కుపెర్తీనొ యోసేపు గారు ప్రతి ఏడాది వరుసగా నిష్ఠగా పాటించారు. కటిక ఉపవాసము ఉండేవారు.

ఆ కాలంలో వారంలో గురువారం ఆదివారంలలో మాత్రమే శుద్ధ మిత భోజనం చేసేవారు. అయినాగాని నిరాడంబర దేవుని మనిషిగా ఉల్లాసంగా కనిపించేవారు. ఎంత అద్భుత వ్యక్తియైనా వారికి అపవాదులు, అపార్ధాలు అపాదించేవారు ఉండేవారు. ఈ పుణ్యమూర్తి తన ఆశ్చర్యకర పనులు కొనసాగిస్తూనే ప్రజలను విశ్వాసంలో బలపరుస్తూనే తనకు కేటాయించిన గదిలో గురువుగా దివ్యబలిపూజలు అర్పించుకుంటు క్రీ॥శ॥ 1663 సెప్టెంబరు 18న తమ 60వ ఏట పరలోక రాజ్యం చేరుకున్నారు. 13వ క్లెమెంటు జగద్గురువులు వారికి క్రీ॥శ॥ 1767లో పునీత పట్టానిచ్చి కీర్తించారు. గాలిలో ఎగిరే అద్భుత శక్తి కలిగి యుండటాన ఆ పునీతుని ఆకాశమార్గ ప్రయాణీకులు, విమానం రాకెట్టుల పైలెట్లకు పాలక పునీతునిగా ఎంపిక చేయబడినారు. గ్రొటెల్లా పట్టణ దేవమాత భక్తుడుగా అక్కడి దేవాలయంలో వారి స్వరూపమును ఉంచి మర్యాదచూపడం భక్తులకు రివాజు అయ్యింది. ఒసిమో పట్టణంలో మరణింపగా వారి పరిశుద్ధ శరీరాన్ని ఒక గాజు పెట్టెలో భద్రపరుపబడి ఫ్రాన్సీసు మఠం వారి ఆస్థిగా అక్కడే ఆ పునీతుని పేరటగల దేవాలయములో ఖననం చేయబడింది. యోసేపు అనగా కూడుకొనుట, దేవుడు అధికము చేయుట అని అర్థం.

**మే నెల**

**శుభవచనం బైబిల్ క్విజ్ విజేతలు**

**మొదటి బహుమతి**

**ఎస్. జేసుమరియమ్మ, నిర్మల్**

**రెండవ బహుమతి**

**కె. సుగుణ, మందమర్రి**

**మూడవ బహుమతి**

**జె. అర్చన, గంపలపల్లి**

**బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి**

**మే నెల**

**ఇంద్రధనుస్సు విజేతలు**

**మొదటి బహుమతి**

**ఎస్. ఆర్య, రాంపూర్**

**రెండవ బహుమతి**

**జి. షాన్వి, చంద్రపల్లి**

**మూడవ బహుమతి**

**డి. ప్రణీత, రాంపూర్**

**బహుమతులు విచారణ గురువుల ద్వారా అందజేయబడుతాయి**




గత సంచిక తరువాయి భాగం

### 3.6.3 ఉపవాసము - 2:18-22

ఉపవాసము గూర్చి పరిసయ్యులు, యోహాను శిష్యులు అడిగిన ప్రశ్నలకు ప్రభువు సాదృశ్యములు ద్వారా సమాధానమిస్తున్నాడు. మొదటి సాదృశ్యము పెండ్లి కుమారుడు, అతిథులు. క్రీస్తు తనను పెండ్లి కుమారునితో పోల్చి తాను ఉన్నంత వరకు, తన సమక్షములో ఆహ్వానితులు సంతోషానందములతో ఉండాలని తెలియజేస్తున్నాడు. క్రీస్తు వారి నుండి తీసుకొనిపోబడిన తరువాతనే వారు ఉపవాసము చేయవలసిన అవసరము గురించి తెలియజేస్తున్నాడు. పాత, కొత్త సాదృశ్యముల ద్వారా గూడ ఈ విషయమును తెలియజేస్తున్నారు. పాతకు కొత్తగుడ్డగాని, కొత్తద్రాక్షారసముకు గాని పొంతన కుదరదు. క్రీస్తు రాకడతో ఒక నూతనయుగము, ఒక కొత్త ఆలోచన ప్రారంభమైనది. అందువలననే పాత విధానములో, పాత పద్ధతిలో ఆలోచించగూడదు. "ఎవ్వడైనను క్రీస్తునందున్న యెడల అతడు నూతన సృష్టి! పాత జీవితము గతించినది. కొత్త రాకడతో ఉపవాస త్యాగక్రియలు కూడా నూతన అర్థాన్ని సంతరించుకొన్నాయి. అవి కేవలము భక్తిని, నిష్టను వెల్లడిచేయుటకు మాత్రమే కాదు, కాని క్రీస్తు ఒకరు సంతోషానందములలో పాలు పంచుకొనుటకు మనలను సిద్ధము చేసేవి.

### 3.6.4 సబ్బాతు సమస్య - 2:23-28

సబ్బాతు సమస్య యేసుక్రీస్తు జీవితములో ముఖ్యపాత్ర వహించింది. ఈ సబ్బాతు సమస్య ఆయనను మరణమునకు గురిచేసిన కారణములలో

ఒకటి. యూదులకు సబ్బాతు చాలా పవిత్రమైన దినము, విశ్రాంతి దినము. అయితే కాలక్రమములో ఆ సబ్బాతు ఆచారము విపరీతపోకడ పోయినది. మనిషి మనుగడ కన్నా సబ్బాతు ఆచారమే గొప్పదన్న పరిస్థితి నెలకొన్నది. అటువంటి పరిస్థితులలో క్రీస్తు మనిషి మనుగడ ముఖ్యమని, సబ్బాతు ఆచారము సక్రమములో ఉండాలని బోధించారు. మానవుని కొరకే విశ్రాంతి దినముగాని, విశ్రాంతి దినము కొరకు మానవుడు కాదు. ఏ ఆజ్ఞ కాని, ఆచారము కాని సంప్రదాయము మానవుని కంటె ఎక్కువకాదు. దావీదు తన అనుచరులతో కలసి, నైవేద్యపు రొట్టెలను తినన దానిని (1 సామూ 21,1-6) ప్రస్తావించుట ద్వారా పవిత్ర గ్రంథము కూడా దీనిని అంగీకరిస్తుందని క్రీస్తు తెలియజేస్తున్నాడు. మనుష్యకుమారుడు విశ్రాంతి దినమునకు అధిపతి అని పలుకుట ద్వారా మరొక్కమారు క్రీస్తు తన అధికారమును తెలియజేయుచున్నాడు. తన శిష్యులు విశ్రాంతి దినమున వెన్నులు తుంచుకొని ఆకలి తీర్చుకొనడాన్ని సమర్థించాడు.

మార్కు సువార్తలో క్రీస్తు ఎప్పుడు గూడ తనను దేవుని కుమారునిగ సంబోధించుకోలేదు. తనను తాను మనుష్యకుమారునిగానే సంభోదించుకున్నాడు. దానియేలు 7,13 నుండి సంగ్రహింపబడిన ఈ సంబోధన రాబోయే ఇజ్రాయేలు విముక్తిని సూచిస్తుంది. మార్కు సువార్తలో ఉపయోగించబడిన ఈ 'మనుష్యకుమారుని' సంబోధన మానవాళి రక్షణకై, రక్షకుడు ఉపయోగించే తన శ్రమల, సిలువ మరణాలనను సూచిస్తుంది.

**3.6.5 ఊచ చేయిగలవానికి స్వస్థత 3:1-6**

విశ్రాంతి దినమున ఊచ చేయిగలవాని స్వస్థపరచుట ద్వారా యేసు మరొక్కమారు ఆచారనియమముల కంటే మనిషి మనుగడ శ్రేయస్సు ముఖ్యమని తెలియజేస్తున్నాడు. ప్రజల కఠినవైఖరికి క్రీస్తు కోపించాడు. అయితే క్రీస్తు ఈ చర్యకు ప్రతిచర్యగ పరిసయ్యులు, హేరోదీయులు ఆయనను చంప కుట్రపన్నసాగారు. ఈ కుట్ర క్రీస్తుకు రాబోయే స్లీవ మరణాన్ని లీలగ సూచిస్తుంది. మత నియమనిష్టలు మనిషిమేలు, అవసరతకంటె ఎక్కువ కాదని, భక్తి మతాచారాలు కారుణ్యాన్ని పెంచాలి కాని, హృదయ కాఠిన్యాన్ని కాదని మనం తెలుసుకోవాలి.

సశేషం.....

**"ప్రభూ! నేను దరిద్రుడను,**
**దీనుడను నీవు నన్ను**
**జ్ఞప్తియందుంచుకొనుము.**
**నాకు సహాయుడవును,**
**రక్షకుడవును నీవే.**
**కనుక ప్రభూ! జాగు**
**చేయక నన్ను**
**ఆదుకొనుము"**

**(కీర్తన 41,17)**

# జూన్ నెల శుభవచనం బైబిల్ క్విజ్

**దానియేలు 1 - 14 అధ్యాయాలు**

(గమనిక : జూన్ నెలలో జీవస్వరం మాసపత్రిక ముద్రించని కారణముగా జూన్ మరియు జూలై నెలల బైబిల్ క్విజ్ జూలై నెల మాసపత్రికలో ముద్రించడం జరిగింది. కావున జీవస్వరం పాఠకులందరు ఈ రెండు నెలల బైబిల్ క్విజ్‌లో పాల్గొనాలని మనవి.)

పేరు ..........................ఇంటి పేరు.......................విచారణ ..........................

**I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి** ఫోన్ నెంబర్...............................

1) ................................... పరిపాలనా కాలము .............................. అతనికొక కల వచ్చెను.

2) ........................................... ! నీవు చివరి వరకును విశ్వాస పాత్రుడవుగా నుండుము.

3) ఆ కాలమున ................................................ ప్రవక్త యూదయాలో నుండెను.

4) అపుడు నెబుకద్నెసరు రాజు ........................................... ముందట సాగిలపడెను.

5) అతని ................................................ కలకాలముండును.

6) దేవుడు దేవదూతను పంపి ........................................... నోళ్లను మూయించెను.

7) అతని శరీరము ..................................................... మెరయుచుండెను.

8) కాని దానియేలు తన ........................................... మాత్రమే పూజించుచుండెను.

9) వారికి ................................, ................................. ప్రావీణ్యము ఉండవలెను.

10) నీ గూఢ రహస్యములను తెలియచేయు ........................, ................................. కలదు.

11) .............................................. గ్రీకు రాజ్యమునకు గుర్తు.

12) ఆ గుంటలో ............................................ సింహములుండెను.

13) ........................................................... మిగుల అందగత్తె సుకుమారి.

14) రాజు దానియేలుతో ........................................................ గుడిలో ప్రవేశించెను.

15) వారిలో శూరులు కూడా ................................................ కొల్పోవుదురు.

16) నిన్ను .................................................... వారిని దయతో చూతువు.

17) అతడు పాపములు మన్నించి ..................................... న్యాయమును నెలకొల్పును.

18) .............................................. ఒకడు గద్దెపై ఆసీనుడయ్యెను.

19) కాని ......................................... లెరిగించు దేవుడు స్వర్గమున ఉన్నాడు.

20) మీరు నెలకొల్పిన ................................................ ఆరాధించుట లేదని చెప్పిరి.

21) పవిత్రుడైన దేవుడి ...................................................... అతనిలో ఉన్నది.

22) అతడు దానియేలును ............................................... బారి నుండి విడిపించెను.

23) ................................................... రాజు తన దేశములోని కోటకు తిరిగి వచ్చును.

24) నీవు ..................................................... అది జరుగక ముందే తెలిసికొందువు.

25) మీకు ............................, ..................................., ............................. దయ చేసెను.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ జూలై నెల 30వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: యోవేలు గ్రంథం 1- 3 అధ్యాయాలు**

# జూలై నెల శుభవచనం బైబిల్ క్విజ్

**హోషయా 1 - 14 అధ్యాయాలు**

పేరు ..........................ఇంటి పేరు......................విచారణ ............................

**I. క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి**

ఫోన్ నెంబర్................................

1) నా ........................................................................ జాలితో కంపించుచున్నది.

2) నేను వారి ................................................................ వారిని కరుణింతును.

3) ఆ జనులు నాకు ........................................................................ ప్రార్థన చేయుట లేదు.

4) నేను మీ నుండి కోరునది ......................................................... గాని బలులు కాదు.

5) గాఢమైన ................................................. నేను వారిని నా చెంతకు రాబట్టుకొంటిని.

6) నేనీ ప్రజలను విడనాడినప్పుడు వారికి ............................................. అనర్థము తప్పదు.

7) మీరు .......................................................... నా చెంతకు తిరికి రావలెను.

8) అసిరియా నుండి ................................................ వలె వేగముగా వత్తురు.

9) నేను తప్ప మీకు ....................................................... లేదు. మీ రక్షకుడను నేనే.

10) ........................................................... జాలి చూపువాడవు నీవే.

11) కావుననే నేను నా ........................................... మీ చెంతకు పంపితిని.

12) నీవు శిశువుకు .......................................................అని పేరు పెట్టుము.

13) ........................................ కావలి వాడుగా నుండుటకు ............................నన్ను పంపెను.

14) మీరు సజీవుడైన ................................................. బిడ్డలని చెప్పును.

15) వారు ............................, .......................... దేవునికి బలి ఇచ్చినను ప్రభువు వారికి దొరకుడు.

16) వారు ............................................................ వారు చుట్టును క్రమ్ముకొనినని.

17) ఆ ..................................................... దయ కొరకు ఓపికతో వేచియుండుడు.

18) మీరు మీ .................................................... సోదరులను దేవుని ప్రజలని పిలువుడు.

19) కాని వారిలో ఒక్కడును .......................................... కొరకు నాకు ప్రార్థన చేయలేదు.

20) నేను ప్రవక్తలతో మాటలాడి వారికి పెక్కు.................................................. దయ చేసితిని.

21) ఆ జనుల మరల నా ........................................................ బ్రతుకుదురు.

22) మీ అనృతములు పండించిన ............................................................ భుజించితిరి.

23) నేను ప్రజల కొరకు పెక్కు............................................................ వ్రాసితిని.

24) నిందు ........................................................ వారిని ప్రేమింతును.

25) కనుక హోషయ దిబ్లాయీము కొమార్తె ................................................ పెండ్లియాడెను.

**శుభవచనం బైబిల్ క్విజ్ జవాబు పత్రాన్ని విచారణ గురువుల ద్వారా గానీ, పోస్టు రూపంలో గానీ జూలై నెల 30వ తేదీలోపు మాకు పంపించాలి.**

**వచ్చే నెల పాఠ్యాంశం: యోవేలు గ్రంథం 1 – 3 అధ్యాయాలు**



# భవిత భరోసా బాంధవ యువతా

ఓ స్ఫూర్తితో ఉదయించు యువతా!

"నీ యవ్వనాన్ని బట్టి ఎవరూ నిన్ను చులకన చేయ నియ్యకు. మాటల్లో ప్రవర్తనలో ప్రేమలో విశ్వాసంలో, పవిత్రతలోను ఆదర్శంగా ఉండుడి" (తిమోతీ 4,12)

స్వామివివేకనందుడు తన దివ్య మేదస్సుతో ఇలా అంటూ "మొదట మీరు పవిత్రులు కండి తరువాత మీకు ప్రపంచం అంతా పవిత్రంగా కనబడి తీరుతుంది". అని తన స్వపరిపక్వాన్ని ఎందరో గుండెల్లో రగిలింపజేసారు. దాని అర్థం ఏమీటంటే యవ్వనం ఒక జీవిత మైలు రాయి అని మరియు అది మైలు రాయిని చేదించే యంత్రం అని దాని అంతరార్థం.

నువ్వు నేను దానిని ఎంతం అందంగా ప్రావిణ్యంతో నింపుతావే... అది ఎంతో అత్యాద్భుతంగా మన జీవనాన్ని ప్రజ్వలింపజేస్తుంది. అందుకనే ఎందరో మహానుభావులు అంటారు. అనాలోచితముగా తొందర పడి ఏమి చేయ్యవద్దు. 1. పట్టుదల 2. చిత్తశుద్ధి 3. ఓర్పులతో కార్యాగమనం చేయండి.

**1. పట్టుదల :** మనలో ఉన్న కార్యనిశ్చితత్వాన్ని ఉత్తేజాన్ని ఊగిసలడను ప్రతిబింబిస్తుంది. పట్టుదలతో ఉండే యువతి యువకులు ఎన్నడూ ఓడినట్లు చరిత్రలోనే లేదు. ఒక క్రైస్తవ సహోదరులుమైన తరునంలో మనకు మంచి ఉదాహరణంగా ఉన్న పౌలు గారి గురించి తెల్సుకుందాం. తాను ఎంతో కృారుడైనప్పటికి తాను పొందిన క్రీస్తు గమ్య ఫలాన్ని పట్టుదలతో విడువకుండా ఎందర్నో తీర్చిదిద్ది తన పందెమును క్రీస్తునందు, ప్రాపాంచిన జీవనములోను విజయాన్ని సాదించాడు.

**2. చిత్తశుద్ధి:** చిత్తశుద్ధి అనగా మనసు పెట్టి కార్యాన్ని ప్రారంభం మరియు సత్ఫలితాన్ని పొందడం సాదారణంగా యవ్వన వయస్సులోనే మన చిత్తశుద్ధి ఊగిసలాడుతుంది. అలాంటి సమయాల్లోనే పనిపై మనసు పెట్టి దీపం వలే ఆశావేగంతో వెలుగు నందించి విజయ కేతనం పొందాలి.

ఒక పనిని మొదలు పెట్టినప్పటి నుండే దాన్ని పూర్తి చేసినంత వరకు ఉడుంపట్టు పట్టాలి. దానికి గొప్ప ఉదాహరనే పునీత జోజప్ప గారు. తన యవ్వన వయస్సులో వివాహమైనప్పటికి దైవచింతనతో, దయాకారుణ్యాలలో తన జీవిత గమనాన్ని (యేసు మరియలకు) కావలిగా ఉండి చిత్తశుద్ధిని వహించి పోషించి దైవకార్యంలో సత్ఫలితాన్ని పొందిన ఒక గొప్ప ప్రేరణ.

**3. ఓర్పు:** అనగా అనుకూల ప్రతికూల పరిస్థితులను సైతం అదిగమించి సాదించే దృక్పతం. యువతి యువకులుగా ఎన్ని ఆశలున్నా ఆలోచనలున్నా వాటిని ప్రణాళికలో పెట్టి కార్యసాదణ వరకు కూడా ఓర్పుతో ఉన్నట్లయితేనే మన యవ్వానికి జీవితానికి ఒక సార్థకం కనుక ఈ మూడు దివ్యపుణ్యాలను తన యవ్వన జీవితమందు పాటించి శరలంగా యవ్వనాన్ని మంచికి పరిపక్వంగా జీవనాన్ని మన ముందుంచిన ఆ దివ్యక్రీస్తునాథున్నే ఉదాహరణగా తీసుకున్న గుండెలకు హత్తుకుని మన అందమైన విలువైన యవ్వనాన్ని కూడా దైవ మానవ స్వయం సత్ఫలితాలకై నిరీక్షిద్దాం. ఆయన మార్గమందు పయనిద్దాం.

మనం నేర్చుకున్న సత్యాన్నే మన జీవనంలో అనుసరిద్దాం.

## శుభవచనం బైబిల్ క్విజ్‌లో పాల్గొనే వారందరికి శుభవార్త

2021 బైబిల్ క్విజ్ సిరీస్‌ను మనం పూర్తి చేసుకున్నాము. ఇక జనవరి నెల నుండి క్రొత్త సిరీస్‌ను ప్రారంభిస్తున్నాము.

1. ప్రతి నెల అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి నెల చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి.
2. ప్రతి నెల క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి పేరు మరియు మార్కులు వ్రాసి ఉంచుతాము. ఇలా అన్ని నెలలు క్రమం తప్పకుండా అన్ని సరియైన జవాబులు వ్రాసి పంపిన వారి నుండి సంవత్సరం చివరిలో లాటరీ తీసి దానిలో విజేతలకు బహుమతులు ఇవ్వబడుతాయి. మొదటి బహుమతి రూ॥ 10,000/-లు, రెండవ బహుమతి రూ॥ 8,000/-లు, మూడవ బహుమతి రూ. 6,000/- సంవత్సరములోని అన్ని పరీక్షలలో పాల్గొన్నవారికి ప్రోత్సహక బహుమతులు ఇవ్వబడుతాయి.

**మీరు ఈ గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరుతున్నాము.**

# శుభవచనం బైబిల్ క్విజ్ జవాబులు

**యెహెజ్కేలు 25-48 అధ్యాయాలు**

1) పాపములకు (33,29)

2) యాకోబున (28,25)

3) కెరూబు దేవదూతను (28,14)

4) దావీదును (34,23)

5) నా ఆత్మను (39,29)

6) తేజస్సు (43,4)

7) నామమును (39,25)

8) ఖర్జూర (40,16)

9) ప్రభువునకు (48,14)

10) పవిత్ర (45,4)

11) ఎన్మిది (41,8-11)

12) పక్షమున (36,9)

13) గొఱ్ఱెలు (34,5)

14) హృదయమును (36,26)

15) రెండు (47,13)

16) సేయీరు (35,7)

17) నా ఆత్మను (37,14)

18) సాదోకు (48,11)

19) బబులోనియా (30,25)

20) శాశ్వతముగా (37,25)

21) పవిత్రమైనవి (42,13)

22) పవిత్రముగా (44,24)

23) యిస్రాయేలు (37,12)

24) సంపదల (28,5)

25) అపవిత్రత (36,29)

**వచ్చే నెల పాఠ్యాంశం: యోవేలు గ్రంథం 1- 3 అధ్యాయాలు**

# శుభాకాంక్షలు అందించండి



**జన్మదినం, వివాహము, వివాహ వార్షికోత్సవ, విచారణ పండుగలను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేయాలనుకునేవారికి ఇదొక సదావకాశం. మీరు మీ ఫోటోను, ప్రచురించవలసిన వార్తను పంపించినట్లయితే మేము మీ తరుపున ఈ మాసపత్రికలో శుభాకాంక్షలు ప్రచురిస్తాము.**

బ్లాక్ & వైట్ ఫుల్ పేజీ రూ. 1000/-

బ్లాక్ & వైట్ ఆఫ్ పేజీ రూ. 500/-

బ్లాక్ & వైట్ క్వాటర్ పేజీ రూ. 250/-

ఈ సదావకాశమును వినియోగించుకొని మీ కుటుంబ సభ్యులకు, బంధు మిత్రులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు తెలియజేయండి.

**వివరాలకు సంప్రదించండి**

9440874028

**రచయితలారా, గమనించండి ! వెంటనే రచనలు పంపండి!**

ఆధ్యాత్మిక స్ఫూర్తినిచ్చే రచనలు, కథానికలు, కవితలు, పిల్లల కథలు, మన విశ్వాసం గురించిన వివిధ అంశాలపై సామాజిక స్ఫూర్తినిచ్చే రచనలు వెంటనే పంపండి. **మీ రచనలు ప్రతినెల 12వ తేదిలోగా చేరాలి.** అలస్యంగా వచ్చే రచనలు పరిశీలింపబడవు.

**వివరాలకు సంప్రదించండి**

9398764408

**ఈ పత్రికను పొందాలనుకునే వారు మీ వివరాలు, అడ్రస్ మాకు పంపించండి**

**వార్షిక చందా 120 రూ॥లు**

**మా అడ్రస్**

**జీవస్వరం**

బిషప్స్ హౌస్, మంచిర్యాల - 504 208

మంచిర్యాల జిల్లా, తెలంగాణ

Cell : 9398764408, e-mail : jeevaswarammagazineadb@gmail.com